ఆర్టికల్

# చలం దృష్టిలో సౌందర్యం...

– ఇంద్రగంటి శ్రీకాంత శర్మ

**1992లో అనుకుంటాను... నేను కాకినాడలో కళింగల గట్టున కూర్చుని, పరీక్షకు పుస్తకం చదువుకుంటూ మధ్యలో ఆపి... చలంగారికి ఉత్తరం రాశాను.**

అందులో కళింగల గట్టునించి ఆ ఉత్తరం రాస్తున్నట్టు కూడా ఉటంకించాను. ఆ ఉత్తరం అందుకున్న చలంగారు నాకు జాబురాస్తూ "ఆ కాలవలో నీళ్ళకేసీ, మబ్బులకేసీ కూర్చోక, పరీక్షకు చదువుతున్నావా"- అని మందలించారు...

అప్పుడా మందలింపు నాలో, ఆయన మేలమాడుతున్నట్టే అనిపించింది గాని తత్త్వం బోధ పడలేదు.

ఆ తరువాత ఏళ్ళలో ఎదిగి ఆయన హృదయ ధర్మాన్ని ఒక నాటికంటె ఒకనాడు అర్థం చేసుకొనే సందర్భాల్లో, - చలం మనం విధాయకంగా ఇరుక్కు పోతున్న కృత్రిమత్వం నుంచి బయటకు రమ్మంటున్నారని బోధ పడింది.


చాలా మంది చలం అభిమానులు ఆయన కథలూ, నవలలూ, శ్రద్ధగా చదవడం, ఆయన పాత్రల్ని వారంతా గాఢంగా ప్రేమించడం, ఆయన శైలిని చదివి సమ్మోహపడడం నాకు తెలుసు.

అయితే - నిజంగా చలం హృదయావేదనలు, మనిషి జీవితంలో ఆయన గమనించిన అవకతవకలు, ఆయన ఆశించిన సౌందర్యం వంటివి తెలియాలంటే... మ్యూజింగ్స్, ప్రేమలేఖలు, స్త్రీ, బిడ్డల శిక్షణ, ఆనందం, విషాదం, దీక్షితులుగారికి రాసిన ఉత్తరాలు, చలంస్వీయ చరిత్ర, పురూరవ మ - త్యువు వంటి రూపకాలు చదవాలి.

'సౌందర్యం' అనే మాట వినగానే మనలో చాలామందికి కొన్ని స్థిరమైన భావాలూ, దృశ్యాలూ, ప్రత్యక్షమౌతూంటాయి.

సర్వసాధారణంగా- అవయవ పుష్టిగల దేహ సౌందర్యం, పచ్చని ప్రకృతి, సెలయేళ్ళూ, నదులూ సూర్యాస్తమయాలూ, ఉదయాలూ, వెన్నెలలూ, పువ్వుల రంగులూ, పిట్టల కలకూజితాలూ, ఋతువుల చిక్కదనాలూ... ఇలాగ, దృశ్య, భావ, సముదాయపు గజిబిజి బొమ్మలు, అనుభూతులు కనిపిస్తూంటాయి.

చలం ప్రత్యేకత ఏమంటే సమస్తవిశ్వాన్నీ, ఏకైక సౌందర్య ఖండంగా ఆయన దర్శించగలిగారు. కళ్ళతో- దర్శనం ద్వారా- సౌందర్యానుభవాన్ని గ్రహించడానికీ- మనస్సుతో, ఒక ఆధ్యాత్మిక స్థాయికి ఎగిరి, ఏ సౌందర్య రూపానికైనా ఆధారమైన సౌందర్యతత్త్వ రహస్యాన్ని గ్రహించడానికీ,



గల సున్నితమైన తేడాను చలం గ్రహించినంత సూక్ష్మంగా చాలా తక్కువ మంది రచయితలు గ్రహిస్తారని నాకు తోస్తోంది.

అయనంటారు...

"సౌందర్యం నన్ను దిగులులో ముంచుతుంది. ముఖ్యంగా ముఖ సౌందర్యం కన్న సృష్టి సౌందర్యం అదేదో pathology అనుకుని నా కోసం నేనుదిగులు పడ్డాను చాలా రోజులు! తరవాత పశ్చిమ వాఙ్మయంలో నాకు సోదరులు, నావలె దిగులు పడేవార్ని కలుసుకున్న తరవాత ఆ దిగులొక మంచి లక్షణమేమో అనిపించింది".

అంటే గొప్ప సౌందర్యం ఊనికి, మన అల్పత్వాన్ని మరీ మరీ గుర్తుచేయడమే కారణమేమో! అంతటి సృష్టి సౌందర్యం శాశ్వతమై, మన అశాశ్వతత్వాన్ని మరీమరీ గుర్తు చేస్తుందేమో!

ఉత్త అందంలో ఆకర్షణ స్వల్పం. తాకాలి, చూడాలి... అనిపిస్తుంది. అంతటితో తృప్తి కలుగుతుంది. "అని చలం అన్నప్పుడు మనకొక నిజం స్ఫురించాలి.

సౌందర్యాన్ని ఆత్మతో అనుభవించడం, విశాలపరిధిలో ఆ అనుభవంతో సంచరించడం అనేదికాక- స్పర్శతోనూ, సామీప్యంతోనూ, కట్టిపడేసుకొనాలనేది ప్రాధాన్యం వహిస్తే- సౌందర్యం స్తిమితమైపోయి, ఒక అలవాటుగా పరిణమిస్తుంది.

అందుకే కాబోలు చలం అంటారు "సౌందర్యానికి అంధులు కావటంకన్న, సౌందర్యం మామూలైపోవటం కన్నా, మృత్యువు లేదు." - అని,

గొప్ప సౌందర్యాన్ని అనుభవంలోకి తెచ్చుకోవాలంటే, స్తిమితచిత్తం కావాలి. ప్రలోభాలు పోవాలి. సౌందర్యాన్ని కేవలం రూపపరంగానూ, సొంతం చేసుకోవాలనే దాహంతోనూ చూడకూడదనేది చలం విశ్వాసం.

"సౌందర్యభావం ప్రజలలో చచ్చిపోయింది. చూసే సౌందర్యాన్ని ఎలా ఉపయోగించుకుందామా అనే ధ్యాస ఎక్కువయింది. పక్కమీదికి, గదుల్లోకి, గోడమీదికి, లాగి- బంధించి, ఎంగిలిచేసి, అవతల పారేసి- అనుభవించామని గొప్ప చెప్పుకోవడంలో మనుషులు తృప్తి పడతారనీ ఆయన వాపోతారు.

గ్రీకులు, సౌందర్యాలన్నింటిలోనూ దేవతలుంటారని నమ్ముతారట... తానూ, ఎప్పుడో పూలలో ఉన్నట్టుగా భావించాలి... కల నిజమేనేమో! అంటారు చలం.

సంసారం పేరిట, నియమాల పేరిట, క్రమం, నీతి, సమాజం పేరిట... కృత్రిమవిధానాలను, అనిష్టసంపర్కాలను, ఏ మాత్రం క్షమించని చలం,



## వాణీ విశ్వనాథ్ అసలు పేరు శ్రీవాణి

న్యూమరాలజీ ప్రకారం వాణీవిశ్వనాథ్‌గా మారింది. మొదటి చిత్రం: సింహస్వప్నం. ఘరానా మొగుడులో వానపాటకు మెరిసి వర్షసుందరిగా పేరు తెచ్చుకొని, అనుకున్నన్ని అవకాశాలు రాక, మంచిబ్రేక్ కోసం ఎదురు చూసే వాణీవిశ్వనాథ్ మలయాళీ.

ఎప్పుడూ సరదాగాఉండడానికి ఇష్టపడే వాణీవిశ్వనాథ్... వాళ్ళ 'ఆంటీ' చనిపోయినప్పుడు వెక్కి వెక్కి ఏడ్చింది!

ఉజ్వల

అరుబయల్లో ప్రకృతినీ, దాని విశాలత్వాన్నీ ప్రేమించారు.

విశాఖపట్నం సముద్రతీరం గురించి, భీముని పట్నంలో సముద్రసౌందర్యం గురించి, ఇంకా యారాడ కొండగురించి, ఏలూరులో విమల తోట గురించి, చలం పరవశత్వంతో వర్ణించిన భాగాలు పరిశీలించండి.

అయన అందరినీ గ్రహించమని ప్రబోధించింది, సమాజ సౌందర్యాన్ని అసహజ పరిమితుల్లోకి లాగవద్దని-

దీనిని జ్ఞాపకం చేస్తూనే, చలం...

"ప్రబంధాల్లోగాని, పురాణాల్లోగాని, సౌందర్యాన్ని వర్ణించేప్పుడు, చేపలు, చాటలు, పువ్వులు, కాడలు, తిన్నెలూ, పుట్టలు, ఉపమానాలుగా తీసుకొచ్చిపెట్టారు గాని, ఒక్కచోటా ఈ ఆత్మతేజస్సు సంగతి ఎత్తుకోలేదు...' ఇలా చెప్పి చెప్పి... "DEAD BEAUTY" ని అనుభవిస్తున్నారు. ఆత్మల్ని నాశనంచేసి, స్వేచ్ఛ కాళ్ళు విరగ్గొట్టి, కళేబరాల్ని కౌగిలించుకుని సుఖపడుతున్నారీనాటి ప్రజలు..." అని వాపోయారు.

చలం రచనావ్యాసంగం మొత్తం మీదనే, ఒక సౌందర్య ఆవరణం వుంది. స్త్రీ సౌందర్యం, జీవనసౌందర్యం, ప్రకృతి సౌందర్యం, అంటూ ఇన్ని విడి విడి పేర్లు వినిపిస్తున్నా మూలంలో ఒక కాంతివంతమైన భావన ద్వారా ఈ ప్రపంచాల్ని అర్థం చేసుకోమంటారు ఆయన.

మనస్సు చచ్చిపోయాక శరీర సౌందర్యం పేలవమైపోతుంది. ఆస్వాదన, రసికత పోయాక, అపూర్వ దృశ్యం సైతం సామాన్య దృశ్యమై, గతించిపోతుంది.

ఎంతటి భావుకత్వం కూడా ఆత్మలోకి అనుభవరూపంలో ఇంకకపోతే ఊషర క్షేత్రంలో పడిన విత్తనమైపోతుంది.

చలం ఒక సౌందర్య జ్వాల, ఆయన ఒక, నడిచే స్వప్నం. ఆయన ఎంతటి విశాలపరిధిలో తన ప్రేమమూర్తిని ఊహిస్తున్నారో, ఎంతటి విశాల సౌందర్యంతో, స్త్రీ సౌందర్యాన్ని సంగమింపజేసి కీర్తిస్తున్నారో ఈ వాక్యాల్లో గమనించండి.

"ఈ ప్రపంచమే నా ప్రియురాలు. ఘోరరాత్రి ఆమె శిరోజం. ఈ కిరణా లేహస్తాలు. ఈ ఊగే అలలే ఆమె వక్షం... ఈ ప్రపంచమే నా ప్రియురాలు"-


కొందరు అయన సమకాలికులు పొగడినట్టు అయన వట్టి కాముకుడు కాడు. సున్నితమైన హృదయానుభవ ప్రపంచానికీ, సహజ సిద్ధమైన ఈ భూ ప్రకృతి సౌందర్యానికీ, ఒక తాత్త్విక అనుసంధానం కోసం, చలం ప్రయత్నించారు.

స్త్రీల మానసిక, భౌతిక స్వేచ్ఛల కోసమూ, వారిని రకరకాల సాంసారిక, సాంఘిక చట్రాలలోంచి రక్షించడం కోసమూ, ఒక ప్రక్క ప్రయత్నిస్తూనే - మరో పక్క మనిషి, విద్య, సౌందర్యం, అధ్యాత్మిక్ర, రసికత, రాగం, వైరాగ్యం, దేవుడు, అచారాలు, అలవాట్లు, కుహనా మూల్యాలు... వీటన్నింటి గురించే విచికిత్స చేశారు. చలం జీవితం, భౌతిక సమస్యలనుంచి అధ్యాత్మిక సమస్యల వరకూ నిచ్చెన వేసి, మనిషి పతనోత్పతనాల హేతువుల్ని నిజాయితీగా అన్వేషించింది.

మాటలో, పాటలో, గమనంలో, చలం అన్వేషణ జీవన సౌందర్యం గురించి.

అయనంటారు:

"సౌందర్యాలన్నింటిలోకీ సుందరమైనది సుందరమైన జీవితం. దానికి సూత్రం సుందరమైన ఆత్మ" - చలం సౌందర్యదృష్టి ఏమిటో తెలియాలంటే, మరి ఇంతకు మించిన సృష్టి నిర్వచనం లేదేమో!




'అమృత్ కిరణ్' కార్టూన్స్ పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్